లోక్‌సభనుండి అనుగుడు ఈ పదవికి నామినేషన్లు వేశారు వీరిలో ప్రస్తుత డిప్యూటీ నాయకులుగావున్న శ్రీ వి. ఎం. స్టీఫెన్ కూడా వున్నారు.

కార్యదర్శి పదవికి రాజ్యసభనుండి 9 మంది పోటీ జేస్తున్నారు. ఈనెల 27 వ తేదీన జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు. కోశాధికారితోపాటు 24 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవలసి వుంది. కోశాధికారి పదవికి నలుగురు నామినేషన్లు వేశారు.

లోక్‌సభనుండి 16 మంది కార్యవర్గ సభ్యులకుగాను 23 మంది నామినేషన్లు వేశారు. రాజ్యసభనుండి 8 స్థానాలకు 14 మంది నామినేషన్లు వేశారు.

శ్రీలంక విభజనను ఒప్పుకునేది లేదు

—సిరిమావో

కొలంబో మే 24

శ్రీలంక విభజనకు ఒప్పుకునేది లేదని ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే స్పష్టం చేశారు.

తమిళప్రైవేటికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఫెడరల్ పార్టీ ఆందోళన చేస్తున్న విషయం విదితమే

ఉత్తర ప్రాంతమైన జఫ్నాలో జరిగిన సభలో నిన్న ప్రసంగిస్తూ శ్రీమతి సిరిమావో ఈ విషయం చెప్పారు. ఫెడరల్ పార్టీకి చెందిన ముగ్గురు పార్లమెంటు సభ్యులను, సానుభూతి పరులను శనివారం అరెస్టు చేసిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. రిపబ్లిక్ డినోత్సవాల్లో పాల్గొనవద్దని ప్రజలను అడగిస్తూ, వేర్పాటు తమిళ రాష్ట్రాన్ని కోరుతూ కొందరు కరపత్రాలు పంచారని ఆమె చెప్పారు.

భద్రతా దళాల సన్నద్ధం

తమిళభాషా ప్రాంతంలో భద్రతా దళాలను ప్రభుత్వం నేడు సన్నద్ధం చేసింది.

తమిళ విముక్తి సంఘటన" నాయకులలో నలుగురి అరెస్టు అనంతరం ఈ చర్య తీసుకున్నారు.

మద్రాసులో విద్యుత్ శ్మశాన వాటిక

మద్రాసు, మే 24

తమిళనాడులో మొట్టమొదటి "విద్యుత్ శ్మశాన వాటికను" మద్రాసునగరంలో ఏర్పాటు చేస్తున్నారు. దీనికి రూపాయలతో నిర్మించడం జరుగుతుంది.

శ్రీ డాంగేకు అస్వస్థత

బొంబాయి మే 24

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన కొల్హాపూర్‌లో జరుగుతున్న ఎ. ఐ. టి. యు. సి సమావేశానికి హాజరౌతున్నారు

రేపు శ్రీ డాంగేను పూనెకు తీసుకు వెళ్ళనున్నారని ఆయన కుటుంబ డాక్టర్ శ్రీ యస్. పూలే తెలియజేశారు,

కొల్హాపూర్‌లోని డాక్టర్లు నేడు శ్రీ తుల్‌పూలేను సంప్రదించారు

పూనెకు బయలుదేరుతున్న (శ్రీ తుల్‌పూలే సమావార్ విలేకరితో మాట్లాడుతూ శ్రీ డాంగే పరిస్థితి విభిన్నంగా అయినప్పటికీ బొంబాయి తీసుకు వస్తానని అన్నారు

అంక్టాడ్ ఆఖరి వారం చర్చలు

నైరోబీ, మే 24

అంక్టాడ్ మహాసభ ఆఖరి వారం చర్చలు వేడెక్కుడు మొదలయ్యాయి.

వివిధ సంస్థలకు పూర్వ బ్యాంకులనుండి నిధులు కావాలనే వార్త అందుతున్నాయి అయితే ఎవరూ ఇంకా ఆశలు వదులుకోలేదు

అమలాపురం స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీ సుబ్రహ్మణ్యం

హైదరాబాద్ మే 24

అమలాపురం మున్సిపాల్టీ స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యంను నియమించడం జరిగింది

పాక్, చైనాలతో భారత్ సంబంధాలు: రాజ్యసభలో

ప్రధాని చొరవకూ, భుట్టో వాస్తవికవాదానికీ శ్రీ భూపేష్ గుప్తా ప్రశంస

న్యూఢిల్లీ, మే 24

పాకిస్తాన్ చైనాలతో సాధారణ సంబంధాలకై భారత్ యిటీవల తీసుకున్న చొరవను రాజ్యసభలో నేడు అత్యధిక పక్షాల లోడ్కాటు లభించింది.

కేంద్రంగళ్ళ ఎని తీసుకై తర్వాత కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తా ప్రారంభించారు. శ్రీమతి గాంధీ ధైర్యంగా చొరవ చూపగా, భుట్టో వాస్తవికవాదాన్ని ప్రదర్శించారనీ, కష్టపడి సంధర్భంగా రెండు దేశాల అధికార్లు "అద్భుతమైన నిజాయితీ" చూపారని చెప్పారు.

కొన్నివర్గాలు చెప్పున్నట్లు విప్లవ చైతన్యం రావనేలేదు రెండు దేశాల ఎజిత హృదయాల్లో ఈ చైతన్యంఎంతో బలీయంగా ఉంది. భారత ప్రభుత్వం జాగ్రత్తతో, వాస్తవికవాదతో తదనంతర చర్యలు తీసుకోగలదనీ భూపేష్ చైతన్యం భారత ఉపఖండం జీవన విధానం కాగలదనీ శ్రీ భూపేష్ ఆశాభావం ప్రకటించారు.

చైనా భారత సంబంధాలను ఆయన ప్రస్తావించారు. చైనాతో సహా అన్ని పొరుగు దేశాలతో భారత్‌కు సాధారణ సంబంధాలుండాలని కోరుకుంటున్నామన్నారు. అయితే చైనా సంకోచ మార్గానికి తిరిగి వస్తేనే రెండు దేశాల సంబంధాలు సరిగా వృద్ధిపొందగలవని చెప్పారు.

బంగాదేశ్‌లో కొన్ని ఆనవాళ్ళు సరిగా మారి పట్టణీయ పేదల ఆందోళన పెరిగిన్నారు. భారత్ సమస్యపై చెలరేగినభారతవ్యతిరేక ప్రచారాన్ని ఖండించారు. ఈ విషయంపై ఇటీవల విదేశాంగమంత్రి శ్రీ చావన్ చేసిన ప్రకటనను హర్షించారు బంగ్లా పరిణామాలను సంబంధించి భారత ప్రభుత్వం అనుసరిస్తున్న సరైన విధానాన్ని ప్రశంసించారు.

అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపరచి అలీన ఉద్యమాన్ని పటిష్టం చేయడంలో భారత్ పాత్రను ఆయన కొనియాడారు. కొలంబోలో జరుగనున్న 5 వ అలీన శిఖరాగ్రసభను జయప్రదం చేసేందుకు భారత్ తీవ్రంగా కృషి చేయాలని కోరారు. అలీన ఉద్యమాన్ని నాశనం చేయజూసే శక్తులపట్ల అప్రమత్తతతో మెలగాలని శ్రీ భూపేష్ హెచ్చరించారు

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండీ భారత్ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని శ్రీ వి. బి. రాజు (కాం)అన్నారు. చైనా, పాకిస్తాన్‌లతో దౌత్యసంబంధాల పునరుద్ధరణకు భారత్ తీసుకున్న చొరవ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని నిరూపించిందన్నారు

ఆరబ్ ప్రపంచంతో భారత్ సంబంధాలు మెరుగు చేసుకోవాలని శ్రీ మహమ్మద్ ఆలీ జాన్ (కాం) కోరారు. ఆఫ్రికా దేశాల్లో ఆసుపత్రులను భారత్ వైద్యులతో వ్యవహారాలను భారత్ వియమించాలని శ్రీ ప్రకాష్‌వీర్ శాస్త్రి (జన) కోరారు

ఆఫ్ఘనిస్తాన్‌తో భారత్ స్నేహసంబంధాల వల్ల శ్రీ అంజాదీ అలీ (కాం) సంతృప్తి వెలిబుచ్చారు.

విదేశాల్లో పనిచేసే భారత పౌరులందరి ముందుగా ఇక్కడ కొంతకాలం ఉండే తమ దేశం గురించిమరింత తెలుసుకోవాలని శ్రీ జార్జ్‌ఫెర్నాండెజ్ సూచించారు.

అంగోలా సమస్యపై భారత ప్రభుత్వం వైఖరిని శ్రీ వట్టియంబాలన్ (మార్క్సిస్టు పార్టీ) పూర్తిగా బలపరిచారు భారత పాకిస్తాన్ సంబంధాల అభివృద్ధికి కాయకష్టులు కృషి చేయాలన్నారు.

అర్టికట్టలో వెలి, అంక్షలు

సంఘ వ్యతిరేక శక్తుల స్వైర విహారం

నర్సాపురం, మే 25

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా అర్టికట్ట గ్రామంలో 1976 జనవరి నెలలో చింతపల్లి కృష్ణమూర్తి కుటుంబాన్ని వెలివేసి గ్రామంలో వీరికి ఎవరూ విత్తు, నీరు, ఇవ్వకూడదని వలలోకి కూడా ఎవ్వరూ పిలవ కూడదని ఆంక్ష విధించి గ్రామంలో అందరికీ తెలియ జేశారు

దాన్ని పాటించలేదనే కారణంతో శ్రీయుతులు గుర్రపు అప్పనాయణ, అర్కుంశెట్టి వెంకట్రావు, చింతపల్లి వెంకటరత్నంలకు చెందిన కుటుంబాలను కూడా వెలివేసే తీవ్రమైన ఆంక్షలు విధించారు.

పై నలుగురు కుటుంబాలవారిపై కూడా విధించిన వెలిని పాటించనందున అర్టికట్ట గ్రామంలోని కమ్యూనిస్టు కార్యకర్తలపై కూడా పైచేయి కేసులు బనాయించేశారు.

ఈ ఏడాదిలో కూడా వాలంటీర్లు దూరపు పోలీసు ఎస్.ఐ. ప్రభుత్వ కార్యకర్త శ్రీ జాలు సుందరంగారికి ఎన్నికేస్తామని రిపోర్టు చేయటం జరిగింది

ఈనెల 17 వ తేదీన పైనుండి వ్యక్తి రేకర్తులు విజృంభించి వెలివేయాలని చింతపల్లి కృష్ణమూర్తి యింటిపై దాడి చేసి ఆతని భార్య సుందరమ్మను హత్యచేయ ప్రయత్నించారు తీవ్ర ముగా గాయపడిన ఆమెను ఏలూరు జనరల్ హాస్పిటలుకు తరలించారు ఆమె పరిస్థితి తీవ్రముగా వున్నది.

ఈ ముగా ఇంకా చింతపల్లి కృష్ణ కోరారు,

(వి. వి.)

క్రీడలు

వెస్టిండీస్ జట్టు 73/2 పరుగులు

ఎం. సి. సి. వెస్టిండీస్ క్రికెట్ మ్యాచ్ లార్డ్స్ మైదానంలో జరుగుతున్న మూడు రోజుల పోటీలో రెండవ రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 73 పరుగులు చేసింది. అంతకుముందు ఎం.సి.సి. జట్టు 197 పరుగులకు ఆలౌట్ అయింది.

హాకీకి శాశ్వతంగా దూరమైన ఛార్లెస్

చండీగఢ్, మే 24

భారత మెటిహాకీ గోల్‌కీపర్ చార్లెస్ పాకీ పోటీలకు శాశ్వతంగా దూరమయ్యాడు.

టెహరాన్‌లో జరిగిన ఆసియా పోటీలలో పాల్గొనే నిమిత్తం వెళ్ళటానికిగాను వాటి యాలలో శిక్షణ పొందుతున్నపుడు అయన మోకాలికి గాయం తగిలింది ఆది సయం కాకపోవటంతో చికిత్స నిమిత్తం లండన్ వెళ్ళాడు

మార్చి 31 వ తేదీన ప్రమాదం ప్రఖ్యాతి గాంచిన ఎముకల చికిత్సానిపుణుడు డాక్టర్ ఇ. ఎల్. బ్రి నెగా ఆపరేషన్ చేశాడు. అయితే చార్లెస్ మోకాలు ఇక వంగటానికి వీలులేకుండా అతు కొన్నవి పోయింది. అందుచేత ఇక ముందు ధారెసి హాకీపోటీలో పాల్గొనే వీలులేదు

చండీఘఢ్‌లోని తన స్నేహితులకి చార్లెస్ పై విషయాన్ని తెలియజేశారు కడలాడే ప్లాస్టిక్ కాయం టును ఆమర్చే వీలులేనందున ఇక జీవితాన్ కర్రతోనే నడవాల్సి వస్తుందని చార్లెస్ తన స్నేహితులకి వ్రాశాడు.

విదేశాల్లో వలిచేసే భారత పౌరులందరి ముందుగా ఇక్కడ కొంతకాలం ఉండే తమ దేశం గురించిమరింత తెలుసుకోవాలని శ్రీ జార్జ్‌ఫెర్నాండెజ్ సూచించారు.

అంగోలా సమస్యపై భారత ప్రభుత్వ వైఖరిని శ్రీ వట్టియంబాలన్ (మార్క్సిస్టు పార్టీ) పూర్తిగా బలపరిచారు భారత పాకిస్తాన్ సంబంధాల అభివృద్ధికి కాయకష్టులు కృషి చేయాలన్నారు.

గుంటూరుజిల్లాలో 75 వేల ఎకరాల సాగు పథకం

సమీక్షా సంఘం కార్యక్రమానికి మంత్రి శ్రీ కేశవులు ప్రశంస

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, మే 24

గుంటూరు జిల్లాలో ఆదనంగా 75000 ఎకరాల భూమిని సాగుకు తెచ్చేందుకు జిల్లా 20 అంశాల ఆర్థిక కార్యక్రమ సమీక్ష సంఘం పథకం రూపొందించడం ప్రశంసనీయమని దేవాదాయ మంత్రి శ్రీ కె. వి. కేశవులు పేర్కొన్నారు.

కార్యసమర్థులు, ఆదర్శ తదితరులున్న ఈ సంఘం సమావేశం నేడు కలెక్టరేట్‌లో జరిగింది. సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు.

అనంతరం పత్రికలవారితో మాట్లాడుతూ జిల్లాలో మొత్తంగా సాధారణ కార్యక్రమాల అమలువల్ల అయిన సంతృప్తి గురించి చెప్పారు

భూసంస్కరణల అమలుకు భూమి సేకరించడం సాంకేతిక ఇబ్బందులవల్ల ఆలస్యమవు తుందన్నారు.

వెనుకబడిన తరగతుల వారిగురించి ఒక సాక్షాత్కారయేడికి సమాధానమిస్తూ అగ్రకులాల వారిలో అక్రమంగా వెనుకబడిన వాడున్నప్పటికీ సాంఘికంగా, సాంస్కృతికంగా వారు వెనుకబడినవారు కాదన్నారు. షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు జాతులవారు సాంఘికంగా, సాంస్కృతికంగా కూడా వెనుకబడ్డారు గనుక రాజ్యాంగం వారిని వెనుకబడినవారిగా గుర్తించిందని తెలిపారు

ఇళ్ళస్థలాలు పొందిన గ్రామీణ పేదలు చేపట్టేవారికి బ్యాంకు రుణాలు సరిగా అందడం లేదని ఈ ఏడేళ్ళ పేర్కొన్న విషయాన్ని మంత్రి ఒప్పుకున్నారు. ఈ ప్రతిబంధకాలు తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం, బ్యాంకింగ్‌శాఖ మంత్రి ప్రకాష్ ముఖర్జీలు రిజర్వ్ బ్యాంకు ద్వారా ఈ సంవత్సరం తగిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

జిల్లాలో మున్నెన్నడూ లేని సాంబలో ఈ సంవత్సరం 1 లక్ష 10 వేల టన్నుల ధాన్యం ప్రభుత్వ కార్యక్రమాల కార్యదర్శి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలనుండి కొత్తగా వర్గీకరణలో అడుగు పెడుతున్న కార్మికుల సమస్యలను అధ్యయనం చేయాలన్నారు.

కార్మిక సంక్షేమానికి పరిశ్రమల లాభాల్లో 10 శాతం వినియోగం

కార్మిక మంత్రి శ్రీ అంజయ్య ఉద్బోధ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మే 24

పరిశ్రమల యజమానులు తమకొచ్చే నికరలాభాలలో కనీసం 10 శాతం మేరకైనా కార్మికుల సంక్షేమానికి ఖర్చుపెట్టాలని కార్మిక మంత్రి శ్రీ అంజయ్య పరిశ్రమల ఉద్బోధించారు

వేటి ఉపయోగ ఇక్కడి అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కళాశాలలో "ట్రేడ్ యూనియన్ మేనేజమెంట్" శిక్షణ తరగతులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ప్రభుత్వ కార్మికశాఖ, సిబ్బంది కళాశాల కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతులకు అఖిల రాష్ట్రాలకు చెందిన వారు హాజరయ్యారు.

సమర్థవంతంగా ట్రేడ్ యూనియన్లు నిర్వహణకు శిక్షణ నివ్వాల్సిన అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు.

పోలీసు దేశంలో శ్రామికవర్గం అధికారంలోవుండి పరిపాలన సాగిస్తున్నదని, సమాజంలో "శ్రామికవర్గం ఏర్పాటును స్వీకరించడానికైనా సన్నద్ధంగా వుండాలని మంత్రి అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీపై కార్మికవర్గం ఎన్నో ఆశలు పెట్టుకున్నదన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం యు పీ పక్షాన పెట్టిన 5 వ రంగం ప్రతిపాదనను ఆయన బలపరిచారు.

కార్యక్రమం డైరెక్టర్ డాక్టర్ యస్. చంద్రా స్వాగతం చెబుతూ తీరక్షణ తరగతులకు అవసరమైన పాఠాలను అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కళాశాల రూపొందించిందన్నారు

ప్రభుత్వ కార్మికశాఖ కార్యదర్శి శ్రీ టి. సుబ్బరామ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలనుండి కొత్తగా వర్గీకరణలో అడుగు పెడుతున్న కార్మికుల సమస్యలను అధ్యయనం చేయాలన్నారు.

రాష్ట్ర మంత్రివర్గ ధాన్య సేకరణ కేంద్రాల విస్తరణ

వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మే 24

1975-76 లో ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 10 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు మార్కెటింగ్ అవ్వని మిగులు ధాన్యంగా వున్నట్లు వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు నేడు తెలిపారు.

రైతులు సేకరణ ధరను పొందడానికి వీలుగా భారత ఆహార కార్పొరేషన్ ద్వారా రాష్ట్రమంతటా సేకరణ కేంద్రాలను విస్తరించడానికిగాను ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని ఆయన చెప్పారు.

రాజేంద్రనగర్ ప్రాంతంలో నిజ ద్వేష్ గ్రామంలో నేడు ఒక పత్రికా సమావేశాన్ని నిర్వహించి ప్రసంగిస్తూ ఇకనుండి మిగులు ధాన్యాలు గుమతి చేయడానికి వీలుగా ఒక ప్యూహాన్ని రూపొందించాల్సిన అవసరాన్ని తాను కేంద్రానికి నొక్కి చెప్పినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రంలో గ్రామ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యాలను పటిష్టపరచడం చేయాల్సిన అవశ్యకత వుందని ఉద్ఘాటించారు.

15 లక్షల టన్నుల ధాన్యాను నిల్వచేయడానికై గిడ్డంగుల నిర్మాణ అవసరాన్ని సోదాహరణ ప్రస్తావించారు.

మద్రాసులో 150 గుడిసెల దగ్ధం

వ్యక్తి సజీవ దహనం

మద్రాసు మే 24

నగరంలోని మురికివాడలో నిన్న మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో ఒక వ్యక్తి సజీవదహనమయ్యాడు పలుగుడుతిప్రదేశంలో గాయపడ్డాడు

150 గుడిసెలు దగ్ధం కావడంతో 500 కుటుంబాలవారు నిర్వాసితులయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక గాయపడిన వ్యక్తి మరణించాడు. మంటలు ఆర్పివేయడానికి 16 అగ్నిమాపక దళాలు ఒకటిన్నర గంటలపాటు పోరాడాల్సి వచ్చింది.

నిర్వాసితుల కుటుంబాలను సేవదళానికి కార్పొరేషన్ స్కూళ్ళలో తాత్కాలికంగా ఆశ్రయమిచ్చారు.



విశాఖపట్నం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు కార్యదర్శి శ్రీ సూర్యదేవర వెంకటకృష్ణమూర్తి, ఇండియన్ పాలసీ హోల్డర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అగ్ని మూసీయా దోషాలు నివారణ విలువలతంగుల పూర్తిచేయుకొని వచ్చిన సందర్భములో జరిగిన సన్మానసభలో మాట్లాడుతున్న బ్యాంకు ప్రస్తుత సన్నుతి బ్యాంకు చైర్మన్ శ్రీ తుర్‌పాటి వి. ప్రసాద్

భారత్, రుమేనియాల దీర్ఘకాలిక సహకారం

ఢిల్లీలో సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ మే 24

"దీర్ఘకాలిక సుస్థిర ప్రాతిపదికపై విశాల రం

భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీలకు స్వతంత్ర కంపెనీల ప్రతిపత్తి

న్యూఢిల్లీ, మే 25

భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ లోని మూడు సమగ్ర ఉక్కు కర్మాగారాలను స్వతంత్ర కంపెనీలుగా రూపొందించడం జరుగుతుంది. ఈ కంపెనీలకు వాటి స్వతంత్ర మేనేజ్‌మెంట్ బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈ కంపెనీలు భారత ఉక్కు సంస్థకు అనుబంధంగా ఉంటాయి.

ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న హిందుస్థాన్ స్టీల్స్ లిమిటెడ్ పునర్వ్యవస్థీకరణను వేసవి పార్లమెంటులో శీఘ్ర ఉక్కుగనుల శాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ ప్రకటించారు. హిందుస్థాన్ స్టీల్స్ ఆధ్వర్యంలో నున్న మరో మూడు యూనిట్ అయిన దుర్గాపూర్‌లోని అల్లాయ్ స్టీల్ కర్మాగారాన్ని కూడా స్వతంత్ర కంపెనీగా స్వంత మేనేజ్‌మెంట్ బోర్డుతో భారత ఉక్కు సంస్థకు అనుబంధ సంస్థగా ఏర్పరుస్తారు.

ఇతర ప్రణాళికలైన వ్యవస్థాపరమైన మార్పులు

— దుర్గాపూర్, బోకారో వగైరాలలోని పెద్ద కర్మాగారాలను (ఉక్కు కర్మాగారాలకు పెద్దగా సరఫరాచేసే కర్మాగారాలు) భారత కోకింగ్ కోల్ లిమిటెడ్‌కు అప్పగించడం (ఈ పెద్ద కర్మాగారాల యాజమాన్యాలను గత సంవత్సరం ఏప్రిల్ 1 నుండే భారత కోకింగ్ కోల్ లిమిటెడ్ నిర్వహిస్తుంది)

వ్యవసాయ మార్కెటింగ్, ఎగుమతి విధానాల మధ్య సమన్వయం సాధించేందుకు వీలుగా దేశీయ, అంతర్జాతీయ విక్రయాలు, మార్కెటింగ్‌ను ఒకే కంపెనీ నిర్వహించడం జరుగుతుంది. దేశంలోని విక్రయాలను భారత ఉక్కు సంస్థ అంతర్జాతీయ లిమిటెడ్ చేపడుతుంది.

— లండన్‌లోని హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ లైకాన్ ఆస్తులను భారత ఉక్కు సంస్థ ఇండియన్ నేషనల్ లిమిటెడ్‌కు అప్పగిస్తారు.

— హిందూస్థాన్ స్టీల్స్ లిమిటెడ్‌కు చెందిన యాజమాన్య శిక్షణా సంస్థ, విశాఖపట్నం అభివృద్ధి సంస్థలను భారత సంస్థకు అప్పగిస్తారు.

నూతన కంపెనీలను నెలకొల్పడానికి, కంపెనీల చట్టం దానికి సంబంధించిన ఇతర చట్టాలు, ఆడిట్ చేసిన అకౌంట్ల ప్రాతిపదికగా వివిధ యూనిట్ల ఆస్తులు అక్కడక్కడ అప్పగించడానికి అవసరమైన చర్యలు గైకొంటామని శ్రీ చంద్రజిత్ యాదవ్ చెప్పారు.

దేశంలోని విక్రయాలను భారత ఉక్కు సంస్థ అంతర్జాతీయ లిమిటెడ్‌కు ఇచ్చివేయడం వెంటనే అమలులోకి వస్తుందని మంత్రి చెప్పారు.

యూనియన్ శిక్షణా సంస్థను, విశాఖపట్నం అభివృద్ధి సంస్థలను భారత ఉక్కు సంస్థకు అప్పగించడానికి వీలుగా తీసుకొనడం జరుగుతుందన్నారు.

ప్రస్తుతం భారత ఉక్కు సంస్థ, హిందుస్థాన్ స్టీల్స్ లిమిటెడ్‌ల మధ్య కొన్ని పనుల్లో రెండింటి వ్యాప్తి మండిపడినట్లు కొన్ని తర్వాతను రెండు సంస్థలు చేయడం జరుగుతున్నాయని మంత్రి చెప్పారు.

రాజ్యాంగ సవరణ

(1 వ పేజీ తరువాయి)

పనులు చేస్తున్నవృత్తిని కాపాడి రాజ్యాంగ రక్షణ కల్పించడం అత్యంత అవసరమన్నారు.

రాజ్యాంగ 9 వ షెడ్యూలులో చాలా సంస్థల చట్టాన్ని చేర్చడాన్ని శ్రీ వి ఎం స్టీఫెన్ (కాం) సమర్థించారు. సవరించే చట్టంలో దానికి అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని ఆయన అన్నారు

రాజ్యాంగానికి సమగ్రమైన సవరణలు ప్రతిపాదిస్తూ తెచ్చేటటువంటి తయారయ్యేదాకా ఈ సవరణ బిల్లును వెనుకకు చేస్తే మంచిదని ఆయన సూచించారు.

ఈ సవరణ బిల్లును హడావుడిగా ఎందుకు పెట్టాల్సిన అవసరమేముందని పిండికేట్ సభ్యుడు శ్రీ ఎన్ ఎన్ వర్మ ప్రశ్నించారు.

దేశ ఆర్థిక, అభివృద్ధికి తోడ్పడే ఏ కార్యక్రమానికైనా మద్దతు నిస్తామని, కాని అభ్యంతరం విషయాల ప్రచురణ నిరోధక చట్టం మోసాలు జాతీయత చట్టాలను 9 వ షెడ్యూలులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నామని శ్రీ స్టీఫెన్ చెప్పారు

ప్రాంతీయ జిల్లాలను వస్తువిస్తూ ఈ బిల్లు శేషం సరిహద్దులను గుర్తించడానికి మాత్రమే ప్రాంతీయ కమిటీలు ఏర్పడుతుందని ప్రభుత్వం మరో చట్టం తీసుకురావాలని ఆయన కోరారు

మంత్రి ప్రసంగం

వర్తమాన దేశాల అభివృద్ధికి ప్రత్యేకమైన ఆర్థిక మండలాలలో పనులను పెంచి తీవ్ర అవసరమని సర్వజ్ఞా ఆమోదించారని న్యాయశాఖ సహాయమంత్రి దాక్టర్ వి ఎ సయీద్ మహమ్మద్ నేడు లోక్ సభలో చెప్పారు

న్యాయశాఖామంత్రి శ్రీ హెచ్ ఆర్. గోఖలే అస్వస్థత కారణంగా రాజ్యాంగం 42 వ సవరణ బిల్లును లోక్ సభలో శ్రీ సయీద్ అహ్మద్ ప్రవేశపెట్టారు

రెండవ ప్రసంగ యద్ది కాలంమండి ప్రత్యేకమైన ఆర్థిక మండలాలకోసం వర్తమాన దేశాల డిమాండ్ చేస్తున్నాయని కొన్ని అభివృద్ధిచెందిన దేశాలకూడా ఈ డిమాండ్‌ను బలపరిచాయని డాక్టర్ మహమ్మద్ చెప్పారు.

లాండ్ ప్రత్యేకమైన ఆర్థిక మండలాలు పరిధిలోని సముద్రం లోపలగల అన్ని లోతుల భూమి ఇతర విలువైన వస్తువులకు సంబంధించి దాదాపు ఎక్కువ ఇతర చట్టాలకు కూడా రాజ్యాంగ రక్షణను కల్పించవచ్చునని తెలియజేశారు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 66 చట్టాలకు రక్షణ కల్పించేందుకు ఈ సవరణ బిల్లు ఉద్దేశించబడింది.

అర్టికల్ 31 (బి) క్రింద కల్పించే రాజ్యాంగ రక్షణ కేవలం భూసంస్కరణల చట్టాలకు మాత్రమే పరిమితం కాలేదన్న విషయాన్ని న్యాయస్థానాలుకూడా అంగీకరించాయని అన్నారు.

రోడ్డు రవాణా బిడ్డింగ్ సబ్సిడీ జాతీయకరణకు సంబంధించి మోటారు వాహనాల చట్టంలోని కొన్ని కీలకమైన విషయాలు అభ్యంతర కరమైన విషయం ప్రచురణ నిషేధం, తదితర తర్కాలు ప్రజాప్రయోజనాల దృష్ట్యా చేపట్టినవని, అందుచేత వాటిని న్యాయస్థానాలలో సవాలు చేయకుండా రక్షణ కల్పించడం అవసరమని అన్నారు.

ప్రాథమిక హక్కుల ఉల్లంఘన పేరుతో న్యాయస్థానాలలో ఈ విషయాలను సవాలు చేయడానికి అనుమతించకూడదని అన్నారు

రాజ్యాంగ సవరణ విషయంలో తేదీనుండి అమలులోకి వచ్చే విధంగా చేయకపోయి వల్లయితే, న్యాయస్థానాలలో పెండింగులో వున్న కేసులకు అది వర్తించబోదని కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా తదితరులు వెల్లడించిన అభిప్రాయంతో ఆయన ఏకీభవించలేదు.

బిల్లు ఆమోదం

మంత్రి సమాధానం అనంతరం రాజ్యాంగ సవరణను 313.1 ఓట్లతో లోక్ సభ ఆమోదించింది.

సూర్యాపేటలో ఫాసిజంపై విజయం 31 వ వార్షికోత్సవం

సూర్యాపేట, మే 25

ఫాసిజంపై విజయం 31 వ వార్షికోత్సవం పండుగ్యంగా ఈనెల 9 వ తేదీన సూర్యాపేట పట్టణంలో ఎదురగ్గ జరిగింది

ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రవేశ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ బి వి రావులు అధ్యక్షత వహించారు సభలో పట్టణ ప్రేదేయూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ బి ధర్మభిక్షం శ్రీ తుళ్ళూరి రావులు ప్రసంగించారు

ఈ సందర్భంగా పోషలిస్టు దేశాలలో ప్రజల జీవనవిధానం గురించి ఫోటో ప్రదర్శనను నిర్వహించారు. దీనిని చేలాది మంది పొరులు తిలకించారు.

హైదరాబాదులో

ఫాసిజంపై విజయం 31 వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాదులో ఈ నెల 14 వ తేదీన జరిగిన ఉత్సవ సభకు ఇన్సాఫ్ ఉపాధ్యక్షులు శ్రీ క్రొవ్విడి నరసింహం అధ్యక్షత వహించారు.

కానన మండలి సభ్యులు శ్రీ శ. ఎల్ మహేంద్ర, ప్రదేశ్ శాంతిసంఘ కార్యదర్శి శ్రీ చాడవలి నాగేశ్వరరావులు ప్రసంగిస్తూ ఫాసిస్టులు అధికారంలోనికి రావడానికి ముందు ఎలాంటి వాగ్దానాలు చేస్తారో, వారు అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రజాస్వామిక సంస్థలను ప్రజా సంఘాలను ఎలా ధ్వంసం చేస్తారో వివరించారు మన దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించి ఫాసిస్టు శక్తులు అదుపును కట్టించడం జరిగిందని, ఈ శక్తులపట్ల ప్రజాతంత్ర భావాలగల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరించారు పోషలిస్టుదేశాలు భారతకు చేస్తున్న మద్దతును, సహాయాన్ని గురించి వివరించారు.

26-5-76 విశాలాంధ్ర బుధవారం 5

శ్రీలంక కాందీశీకుల పునరావాసానికి చర్యలు

మద్రాసు, మే 25

శ్రీలంక కాందిశీకులకు ఉపాధి కల్పించడానికి గల అవకాశాలను కనుగొనేనిమిత్తం కొన్నిప్రదేశాలు పర్యటించి, కన్నూరు పోర్టు, కిల్కు పోర్టులాంటి సంస్థలతోనాటుగా ఆంధ్రప్రదేశ్ కర్నాటక ప్రభుత్వాలతో కేంద్ర ప్రభుత్వం

కేంద్ర పరిపాలన పునరావాస శాఖమంత్రి శ్రీ ఆర్ యస్. మీర్దా నేడిక్కడి పత్రికల వారితో మాట్లాడుతూ పై విషయం తెలిపారు.

వచ్చే 5 సంవత్సరాలలో దాదాపు 6 లక్షల కాందిశీకులను సీలంకలోనికి వుంది. 1964 నుండి ప్రవేశించిన 2 లక్షల మంది ప్రజలకు తమిళనాడు రాష్ట్రం కొన్ని భూమి పథకాలను ప్రారంభించి నందువల్ల ఆ రాష్ట్రంలో పునరావాసానికి సంబంధించిన అవకాశం ఎక్కువగానే, తక్కువగానో సన్నగిల్లిందని అయన చెప్పారు.

తత్ఫలితంగా, వచ్చే కొన్ని సంవత్సరాలలో శ్రీలంకనుండి వస్తుందిన విదంగా పెద్ద ఎత్తున వచ్చే కాందిశీకులకు పునరావాసం కల్పించేందుకై భూమి సేకరించేందుకుగాను ఆంధ్రప్రదేశ్ లాంటిపొడుగుపాట్టి లతో కేంద్ర ప్రభుత్వం సంప్రతిస్తున్నదని అయన తెలిపారు

తమిళనాడులో పునరావాస సమస్యలను అధ్యయనంచేసి పరిష్కరించే నిమిత్తం శ్రీ మీర్దా ఇక్కడకు వచ్చారు.

శ్రీలంకలోకుదుర్చుకున్న 1974 ఒప్పందం క్రింద, వహించగా పెరిగే సంఖ్యతోపాటు (దాదాపు 2 లక్షలు) 6 లక్షలమందిని తిరుకోవటానికి లాంక్ అంగీకరించింది దాదాపు 2 లక్షలమందిని స్వీకరించి వారికి పునరావాసం కల్పించడం జరిగింది వీరికి తమిళనాడులోని సహకార పారిశ్రమలు. టీ, కాఫీ తోటలు లాండ్ కలనైజేషన్ పథకాల్లో ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అయన పేర్కొన్నారు.

రాష్ట్ర క్షేత్ర కార్పొరేషన్లలో దాదాపు పెద్ద కాందిశీకుల కుటుంబాలకు ఉపాధి కల్పించడానికిగాను తమిళనాడు ప్రభుత్వం ఒక ప్రతిపాదనను సమర్పించింది

ఎల్లెందు గ్రామ పంచాయతీ సర్పంచ్ తొలగింపు

హైదరాబాద్, మే 25

అక్రమ పద్ధతులకు పాల్పడినందుకుగాను అమ్మంతల్లా ఎల్లెందు గ్రామ పంచాయతీ సర్పంచ్ కి నోటీసు తొలగించడం జరిగినట్లు ఒక ప్రకటన తెలిపింది.

తిరుపతి, తిరుమల మధ్య గరిష్ట వేగ పరిమితి నిర్ణయం

తిరుపతి. తిరుమల మధ్య రెండు హైవేలపై వెళ్ళే అన్ని కార్లకు గరిష్ట వేగ పరిమితిని గంటకు 40 కిలోమీటర్లుగా నిర్ణయిస్తారు. (పి పి)

అప్పులకు అవసరాలకు పొంతనలేనిస్థితి

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మే 25

మన రాష్ట్రంలో ఉత్పాదక శక్తికి అవసరమైన కాలంలో వనరులు సంస్థాగతమైన వనరుల సంస్థలనుండి అప్పులు లభించడం లేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు.

సంస్థాగతమైన వనరులకి సంబంధించిన రాష్ట్ర స్థాయి కమిటి సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ అభివృద్ధి వనరుల సంస్థలు లేదు రుణసహాయంలో జరుగుతున్న 6.1 శాతం మన రాష్ట్రంలో సంస్థలే చేసాయని, జనాభా విస్తీర్ణం ప్రాతిపదికగా చూస్తే మనకు యింకా ఎక్కువ సాయం రావల్సి వుంటుందని అన్నారు.

ఈ సంస్థలు ఇంకా ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, రాష్ట్రానికి ఎక్కువ రుణ సౌకర్యాలు కలగ చేయాలని అయన కోరారు.

ఈ సమావేశం గత శనివారం పెద్దపల్లి రియల్ కమిటీ హాలులో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో వ్యవసాయ మంత్రి శ్రీ జె చొక్కారావు, పరిశ్రమల మంత్రి శ్రీ ఏ జనారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. భగవాన్ దాస్, రెండో కార్యదర్శి వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ శ్రీ కె. వి లాల్ అన్ని శాఖల కార్యదర్శులు, శాఖాధిపతులు, రాష్ట్రం లోని వివిధ బ్యాంకులు పాల్గొన్నారు

బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్, ఆంధ్రా బ్యాంకు) పాల్గొన్నారు.

అర్థికమంత్రి శ్రీ పి రంగారెడ్డి సమావేశంలో ప్రసంగిస్తూ బ్యాంకులు తమ శాఖలకు దూరంగావున్న గ్రామాలు ప్రత్యేకించి మోటారుకార్లు పోని దొర్లువున్న గ్రామాలలో తమ కార్యక్రమాలను నిర్వహించడంలేదని అన్నారు.

బ్యాంకులు గ్రామీణ ప్రాంతాలకు కదిలి వెళ్ళి, గ్రామీణ ప్రజలకు ప్రత్యేకించి పేద సీమాంతర్గాలకు రుణ పథకాలను కలిగించాలని ఆయన కోరారు.

శ్రీలంకరవాణాశాఖమంత్రి స్వదేశ పయనం

మద్రాసు, మే 25

శ్రీలంక రవాణాశాఖమంత్రి శ్రీ కె వి రత్నాయక్ భారతదేశంలో వారంరోజుల పర్యటన అనంతరం నేడు కొలంబోకు బయలుదేరి వెళ్ళారు.

ఆ దేశంలో రైల్వే సమస్యలను అధ్యయనం చేసేందుకు ఒకనివేదిక బృందాన్ని పంపవలసిందిగా, ఢిల్లీలో జరిగిన తర్జుమా సందర్భంలో కోరినట్లు తెలిపారు.

పై విషయాన్ని ఆయన వెళ్ళేముందు పత్రికలవారికి చెప్పారు. శ్రీలంక భారత దేశాలమధ్య 250 రైల్వేలోగీలను కొనుగోలు చేసింది ఇప్పటికే 60 బోగీలు భారత్ పంపినట్లు తెలియచేశారు. అదేవిధంగా రవాణా సౌకర్యాలు పెంపుచేసేందుకు భారత్‌నుండి 900 బస్సులను కొనుగోలుచేస్తుందని అయన అన్నారు

అయన తన పర్యటనలో ఢిల్లీ కలకత్తా వారణాసి, మద్రాసు బెంగుళూరు నగరాలను సందర్శించాడు.

మహమ్మద్ అలీకి తిరిగి ప్రపంచ హెవీ వైట్‌చాంపియన్‌షిప్

ముంబై (పత్రికా విలేకరి), మే 25

బ్రిటన్ చాంపియన్ అయిన రిచర్డ్ డన్న్‌ను ప్రపంచ హెవీవైట్ (బాక్సింగ్) చాంపియన్ అయినమహమ్మద్ అలీ ఓడించాడు.

ప్రపంచ హెవీ వైట్ చాంపియన్‌షిప్‌ను తిరిగి కోల్పోయాడని భావించినవారి ఆశలను వమ్ము చేశాడు.

ఎడారిగా మారుతున్న భూమి

న్యూఢిల్లీ, మే 25

ప్రతి సంవత్సరం మనదేశంలో హెక్టారుకు అసువైన భూమిలో 1 శాతం ఎడారిగా మారిపోతున్నది. ఈ విషయం అర్థిక విజ్ఞానశాస్త్ర విషయాల పరిశోధనానంతర జరిపిన పరిశీలనలో వెల్లడైంది.

సాగుకు అనువైన 90 కోట్ల ఆరవై లక్షల హెక్టార్లలో 14 కోట్ల 60 లక్షల హెక్టార్లకు క్షణమే నీరు, మట్టికోతనివారణ పథకాలు తీసుకోవలసి వుంది

"వర్తమాన, అభివృద్ధి చెందిన దేశాల జాతావరణ సమస్యలు" అనే అంశంపై జరిగిన ఈ పరిశీలనలో అడవులను తరచూ నరుకుట,చెట్టూ చేమూ విచ్చలవిడిగా చేయడం, గుట్టలనుండి ఎడాపెడా రాళ్ళు తీయడం, గుట్టలను విస్తారంగా పగులుపుచేయడం వంటివి ఎడారి పెరుగుదలకు కారణాలని పరిశీలనలో తెలిపారు.

మంత్రి సమాధానం

రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన చర్చకు న్యాయశాఖ సహాయ మంత్రి శ్రీ వి ఎ సయీద్ మొహమ్మద్ సమాధానం చెప్పుతూ అర్టికల్ 31 (బి) క్రింద ఇటీవల సంస్కరణల చట్టాలకే కాక, ప్రగతిశీలమైన ప్రజా ప్రయోజనంగల ఇతర చట్టాలకు కూడా రాజ్యాంగ రక్షణను కల్పించవచ్చునని తెలియజేశారు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 66 చట్టాలకు రక్షణ కల్పించేందుకు ఈ సవరణ బిల్లు ఉద్దేశించబడింది.

అర్టికల్ 31 (బి) క్రింద కల్పించే రాజ్యాంగ రక్షణ కేవలం భూసంస్కరణల చట్టాలకు మాత్రమే పరిమితం కాలేదన్న విషయాన్ని న్యాయస్థానాలుకూడా అంగీకరించాయని అన్నారు.

రోడ్డు రవాణా బిడ్డింగ్ సబ్సిడీ జాతీయకరణకు సంబంధించి మోటారు వాహనాల చట్టంలోని కొన్ని కీలకమైన విషయాలు అభ్యంతర కరమైన విషయం ప్రచురణ నిషేధం, తదితర తర్కాలు ప్రజాప్రయోజనాల దృష్ట్యా చేపట్టినవని, అందుచేత వాటిని న్యాయస్థానాలలో సవాలు చేయకుండా రక్షణ కల్పించడం అవసరమని అన్నారు.

ప్రాథమిక హక్కుల ఉల్లంఘన పేరుతో న్యాయస్థానాలలో ఈ విషయాలను సవాలు చేయడానికి అనుమతించకూడదని అన్నారు

రాజ్యాంగ సవరణ విషయంలో తేదీనుండి అమలులోకి వచ్చే విధంగా చేయకపోయి వల్లయితే, న్యాయస్థానాలలో పెండింగులో వున్న కేసులకు అది వర్తించబోదని కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా తదితరులు వెల్లడించిన అభిప్రాయంతో ఆయన ఏకీభవించలేదు.

బిల్లు ఆమోదం

మంత్రి సమాధానం అనంతరం రాజ్యాంగ సవరణను 313.1 ఓట్లతో లోక్ సభ ఆమోదించింది.

ఒంగోలులో మహిళలకు పాఠశాల

ఒంగోలు, మే 25

13 కి మార్చి ఎస్ ఎస్ సి పరీక్షకు హాజరయ్యేందుకుగాను 15 మంది మహిళా స్థానిక మహిళా సమాజం అధ్యక్షురాలు శిక్షణార్థ గడువు నిర్వహించబడినాయి

ఇందుకు కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ రు. 37,700 మంజూరు చేసింది.

సాంఘికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన 18, 20 సంవత్సరాల మధ్య వయస్సుగల మహిళలకు 6 వ తరగతి స్థాయిగల ప్రవేశ పరీక్షపెట్టి ఈ కోర్సుకు తీసుకుంటారు

శిక్షణా కాలంలో ప్రతి అభ్యర్థికి రు 50 చొప్పున ఉపకారవేతనం ఇవ్వబడుతుంది

విద్యార్థులు పూర్తి అయిన తరువాత వారు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయవలసి వుంది.

పారాబుడ్డ అంతిమయాత్ర

నాసిక్, మే 25

ఇక్కడికి 48 కిలోమీటర్ల దూరంలోగల అహ్మద్‌నగర్ జిల్లాలోని జతారె - కర్జాగోల్ గ్రామ ప్రజలు హనాబుడ్డ అంతిమయాత్ర తీశారు.

హనాయి పేరింటలోపుని ప్రతిపదుబాపిన అనంతరం పాడెబుడ్డను గ్రామంనుండి సాగదోలే కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు చేపట్టారు ఆ గ్రామంలో వున్న ఒకే ఒక పాడెను దుకాణం మూసివేయబడింది.

కృష్ణాజిల్లా మెట్టప్రాంతంలో 160 వేల ఎకరాలకు సాగర్ నీరు: 475 వేల ఎకరాలలో అధిక వరి వంగడం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 25

కృష్ణాజిల్లా మెట్ట జిల్లాలోని 160 వేల ఎకరాలకు ప్రస్తుత జరిగిన పీఎన్‌లో నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా నీరు సరఫరా కానున్నది.

జిల్లాకలా నందిగామ కంచికచర్ల తిరువూరు ప్రాంతాలలోని 130 గ్రామాలకు నీరు లభించనుంది. ఇందులో 110 వేల ఎకరాలలో నీటితో సాగుజరిగేటి మెట్టపంటలు వేయాలని, 60 వేల ఎకరాలలో వరి పండించాలని ప్రభుత్వం నిర్ణయించింది కృష్ణాజిల్లా వ్యవసాయశాఖ ఒక పత్రికా ప్రకటనలో ఈ వివరాలు తెలిపింది.

కృష్ణజిల్లాలోని 157 వేల ఎకరాల వరి సాగులో 475 వేల ఎకరాలలో అధిక దిగుబడి యిచ్చే వంగడాలు వేయాలని జిల్లా వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకున్నది

161 వేల ఎకరాల తొన్ను పండించే ప్రాంతంలో 85 వేల ఎకరాలలో హైబ్రీడ్ వర్గ తొన్నును వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది పజ్జ ఎంటలో 8760 ఎకరాలకు 2600 ఎకరాలలో హైబ్రీడ్ పజ్జ వేయాలని, 32 వేల ఎకరాలలో పెరర వేయాలని, వేయి ఎకరాలలో అడుగు రకపు అముదాలు వేయాలని, 5 వేల ఎకరాలలో వేరుశెనగ వేయాలని, 5 వేల ఎకరాలలో ప్రొద్దుతిరుగుడు పూలు వేయాలని నిర్ణయించింది.

జిల్లాలోని 27 286 మెట్రిక్ టన్నుల నైట్రోజన్ ఎరువులు అవసరమవ్వగా వ్యవసాయ శాఖ భావిస్తున్నది జిల్లాలో 664 ఎరువుల అమ్మకం కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది.

జిల్లాలో మచిలీపట్నం కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు విజయవాడలో ఆంధ్రా సెంట్రల్‌బ్యాంకు రు 7.6 కోట్లు రుణంగా అందజేయనున్నది. ఇందులో ఎకరంలోపు మాగాణి గల రైతు అయ్యవడి ఎకరాల లోపు మెట్టగల రైతులకు 50 శాతం రుణాన్ని అందజేస్తారు. ఇదిగాక వ్యవసాయశాఖ రు. 45 లక్షల సబ్సిడీ రుణాలను అందజేస్తుంది.

ప్రస్తుత జిల్లా కాలంలో నందిగామ, కంచికర్ల ఇబ్రహీంపట్నం తిరువూరు పూర్తి చేస్తారు. ఇరిగేషన్ శాఖ అయిదు కాలువ పథకాన్ని రెండు ప్రాంతాలలో అమలు జరపనున్నది. ప్రతి సమితిలో ఒక్కొక్క గ్రామంలో వ్యవసాయ సలహా పథకాన్ని అమలు పరచాలని నిర్ణయించింది.

ఆదర్శ ప్రాజెక్టు కుద్రేముఖ్

బెంగుళూరు, మే 24

కుద్రేముఖ్ ఇనుపఖనిజ ప్రాజెక్టు నిర్మాణానికి భారత - ఇరాన్ దేశాలమధ్య కుదిరిన ఒప్పందాన్ని కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ అభినందించారు

దీనిని ఏ దేశమైనా ఆదర్శవంతంగా తీసుకోవచ్చునని అన్నారు.

రు 560 కోట్ల అప్పుతో నిర్మించే ఈ ప్రాజెక్టు ప్రపంచంలో అతిపెద్దదని దీనికి 63 కోట్ల అమెరికా డాలర్లను ఇరాన్ రుణంగా యిస్తుందన్నారు భారత ఇరాన్ సహకారం అనేక దేశాలమధ్య ప్రత్యేకంగా వర్తమాన దేశాలమధ్య అర్థిక సహకారానికి ఒకఆదర్శమైన ఉదాహరణ అని అన్నారు

ఇక్కడి కుద్రేముఖ్ ఇనుపఖనిజం కంపెనీ లిమిటెడ్ రజతోత్సవ ఆనీసుకు ప్రారంభోత్సవం చేస్తూ అయన పైవిధంగా అన్నారు

కర్నాటక రాష్ట్రంలోని చిక్ మగలూరు జిల్లాలో వర్షపు కిషుమ్లో ఈ ప్రాజెక్టును నెలకొల్పుతున్నారు. ప్రాజెక్టు ప్రాథమిక ఎనులు అనుకొన్న ప్రకారం 4½ సంవత్సరాలలో పూర్తి అవుతాయన్నారు

భారత ఇరాన్ అర్థిక సహకారానికి కుద్రేముఖ్ ప్రాజెక్టుఒక ఉదాహరణ అని అన్నారు. ఈ ప్రాజెక్టు విశేషంగా జాతీయ దృష్టినేకాక అంతర్జాతీయ దృష్టిని కూడా ఆకర్షిస్తున్నదని అన్నారు

భారత ఇరాన్ ఒప్పందం ప్రకారం వి.వి.కి అందగలదని అన్నారు.

లోక్ సభలో ఫార్మసీ బిల్లు

న్యూఢిల్లీ, మే 25

ఇంగ్లాండ్ నుండి వలస వచ్చినవారిలో బ్యూ, సిలోన్, ఉగాండా కాందిశీకులలో పార్మసీ వృత్తిని చేపట్టిన వారికి గుర్తింపు నిచ్చేందుకు అవకాశం కల్పించే బిల్లును నిన్న లోక్‌సభలో విస్తృతంగా మద్దతు లభించింది.

కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు బిల్లును హర్షిస్తూ హేదీకమిటీసిఫార్సులను ముఖ్యంగా పార్మసీ వాణిజ్యంలో శిక్షణ పొందుతున్న వారు పార్మసీ వంశాలు అభివృద్ధి కృషిలో నున్న వారినిలు విహారుణను అనుమతి పరచాలని డిమాండ్ చేశారు

ఆరోగ్య, కుటుంబనియంత్రణ శాఖ స్టేట్ మంత్రి శ్రీ రామ్‌సేవక్ ప్రసంగిస్తూ, ఈ గుర్తింపు నివ్వడం వల్ల ఇంగ్లాండ్ నుండి వలస వచ్చిన వారికి, బ్యూ, సిలోన్, ఉగాండా కాందిశీకులలో అనేకమందికి సహాయకారి అవుతుందన్నారు.

సెల్లూరులో ఎక్కువవుతున్న మైలేరియా, మలేరియా వ్యాధులు

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, మే 25

నెల్లూరు పట్టణం, పరిసర ప్రాంతాలలో ఇటీవల వారాలలో మైలేరియా, మలేరియా వ్యాధులు ఎక్కువగా సంభవిస్తున్నాయి. 1975 డిసెంబర్‌లో మంజూరు చేయబడిన మైలేరియా నిర్మూలన కార్యక్రమం ఇంత వరకు అమలు జరుపబడలేదు నుంచిపాలిటిగాని, ప్రజారోగ్యశాఖ గాని మైలేరియా నివారణ కార్యక్రమాలను చేపట్టలేదు.

మైలేరియా నిర్మూలన కార్యక్రమాలు మరికొన్ని నెలరోజులు చేపట్టటం సాధ్యం కాదని అధికారవర్గాలు తెలిపాయి. ఇదే విధమైతే ముంచిపాలిటి పారిశుద్ధ్య సమస్య ఇంకా విషమించే ప్రమాదముంది

1974-75 లో బడ్జెట్‌లో నిధులు కేటాయించబడినందున మైలేరియా నిర్మూలన కార్యక్రమాలను అధికారులు చేపట్టలేదు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి గాను నిధులకు రు. 30 వేల కేటాయించారు. నిధులు ఎక్కువ భాగం పట్టి దార్లి తీసుకున్నారు. పట్టణంలో సర్వే జరిపి అర్బా వ్యతిరేక చర్యలు చేపట్టవలసిన ప్రాంతాలను గుర్తించారు. గత ఏప్రిల్ 2 వ తేదీ బాక్టీరియాసర్ అయిల్ కూడా వచ్చింది

ఈ అయిల్‌ను తల్లే వస్తువులు రానందున ఈ అయిల్‌ను తల్లే కార్యక్రమం నిలిచి పోయింది.

పాత ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని ఈ ప్రాజెక్టుకు కేటాయించిన భవనాలను వెంటనే మరమ్మత్తు చేయవలసిన అవసరముంది రోడు భవనాలు కాలు పీట సుమ్మత్తును చేపట్టలేదు స్టోరేజి హాలులో ఎటు చంటి భద్రతా సౌకర్యాలు లేవు అత్యంత విలువైన మైలకొబ్బోస్, ఇతర పరికరాలను అమర్చటానికి వీలుగాలేకపోవటం రూమును వెంటనే మరమ్మత్తు చేయవలసి వుంది.

లీడరేటరికి అవసరి పరికరాలను ఫీల్డ్ సిబ్బంది కనీసమైన పరికరాలను అడ్మిన్ స్ట్రేటివ్ ఆఫీసు గదికి ఫర్నిచర్ కోసం రు 13 వేలు మంజూరు చేయాలిండి. అయితే ఈమొత్తాన్ని డైరెక్టర్ ఇంతవరకు విడుదల చేయలేదు.

వీటిన్నటి పరిశీలనం ఈ పథకం అమలు జరుపబడి లేదు

సూర్యాపేటలో ఫాసిజంపై విజయం 31 వ వార్షికోత్సవం

సూర్యాపేట, మే 25

ఫాసిజంపై విజయం 31 వ వార్షికోత్సవం పండుగ్యంగా ఈనెల 9 వ తేదీన సూర్యాపేట పట్టణంలో ఎదురగ్గ జరిగింది

ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రవేశ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ బి వి రావులు అధ్యక్షత వహించారు సభలో పట్టణ ప్రేదేయూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ బి ధర్మభిక్షం శ్రీ తుళ్ళూరి రావులు ప్రసంగించారు

ఈ సందర్భంగా పోషలిస్టు దేశాలలో ప్రజల జీవనవిధానం గురించి ఫోటో ప్రదర్శనను నిర్వహించారు. దీనిని చేలాది మంది పొరులు తిలకించారు.

ఎల్లారెడ్డి, బొబ్బిలి, రామన్నపేట, కడప, నూగూరు తాలూకాల్లో పాదయాత్రలు

ఎల్లారెడ్డి, మే 25

న

వెంకటాపురంలో డీసిల్, కిరోసిన్ పట్టివేత

నూగూరు, మే 25

నూగూరు తాలూకా వెంకటాపురంలో అనుమతిలేకుండా శ్రీనివాస ఏజన్సీలో అమ్ముతున్న 3612 లీటర్ల డీసిల్ అయిల్ 1935 లీటర్ల కిరసనాయిల్, 36 లీటర్ల ఇంజన్ అయిల్‌ను స్థానిక డిప్యూటీ తహసిల్‌దారు శ్రీ వి జనార్దనరావు స్వాధీనం చేసుకుని ఖమ్మంజిల్లా కలెక్టరుకు రిపోర్టు చేసినట్లు ఆయన చెప్పారు.

అగ్నిబాధితులకు సహాయం

నూగూరు తాలూకాలోని ఆర్ కొత్తగూడెంలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన 12 మంది గిరిజనులకు ఖమ్మంజిల్లా గిరిజనాభ్యుదయశాఖ మంజూరుచేసిన రు 1200 ఆహార ధాన్యాలు, బట్టలకొరకు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ సంక్షేమ శాఖాధికారి వంసీ చేశారు స్థానిక వి. డి ఒ శంకరలింగం, డిప్యూటి తహసిల్‌దారు కె జనార్దనరావులు కూడా హాజరయ్యారు.

రేడియో

గురువారం మే 27
శక 1898 క్రోధి నామ సంవత్సర వైశాఖ శుద్ధ 8

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హెం.)

6.00 వందేమాతరం, 6.10భక్తి రంజని 6.35 కొత్త పాట; 7.15 చైతన్య రథం. 7.30 చిత్రసీమ - భక్త కబీర్, శ్రీకృష్ణ సత్య, తన్నీ వయసు, నర్తనశాల శ్రీకృష్ణ పాండవీయం, సీతారామ కల్యాణం, బొబ్బిలి యుద్ధం, బ్రహ్మజాహన; 12.05 ఎం వేణుగోపాల్ - నాదస్వరం. 12.20 హిందీపాటం. 1.00 చిత్రసీమ - సంసారం - సాగరం, ఇన్‌స్పెక్టర్ భార్య, చిన్న నాటి కలలు పుట్టింటి గౌరవం, తల్లి నా తల్లి, ఇంటిలేపు 5.30 సంస్కృత వరిషయం; 5.45 సంగీత సుధ - బి ఎ రామన్ బి వి లక్ష్మణన్ - గానం; 7.45 ఈ నాటి విషయం. 8.00 'నాకీ లోకం' - నాటిక; 8.15 పదాలు 8.45 జానపద గేయాలు; 9.30 ఆకాశవాణి వార్షిక జహమతిపొందిన నాటకాలకు తెలుగు అనువరణ; 11.00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (841 కి. హెం.)

6.00 వందే మాతరం, సుప్రభాతం; ఆధ్యాత్మ విశేషాలు. 6.10 భక్తి రంజని; [illegible] వెంకటాద్రిస్వామికి దర్శనం. 7.15 తన్మయ రవళి; [illegible] (లలితగీతాలు)

వ్యాజ్యతి నెహ్రూ రూపకం. రజత ఖండ్రకంటి శ్రీకాంత్ శర్మ; 8.25 కొత్త మలుపు; 11.45 చిత్ర తరంగిణి; 12.05 మిదువర్తి కె. రామయ్య - నాదస్వరం; 1.00 చిత్రతరంగిణి; 2.10 చిత్ర తరంగిణి; 5.20 సంస్కృత వరిషయం; 5.45 బి వి రామన్, బి వి లక్ష్మణన్ - గానం; 6.30 యువవాణి; 7.45 హైదరాబాదీ వలె; 8.00 'నాకీ లోకం' నాటిక; 8.15 పద్య పఠనం; 9.30 ఆకాశవాణి వార్షిక జహమతిపొందిన నాటకాలకు తెలుగు అనువరణ; 11.00 ప్రసార సమాప్తి.

మెషీన్స్

ప్లాస్టిక్ నేమ్‌ప్లేట్లు, పెటర్స్ ఎంబ్రాయిడింగ్ మెషీన్స్ కొరకు వ్రాయండి.

B. V. MISAL PLASTIC WORKS
Kumaroppa Rd: wardha(CRly)

ఏజెంటు కావలెను

1977 బోనస్సు తీసుకోదల్చిన అర్హులకు అప్లికేషన్ చేయుటకు ఏజెంట్లు కావలెను. పెద్దఆర్డరు. ఎక్స్‌క్లూజివ్ కమీషన్, ఉచిత వివరాలకు వ్రాయండి

ATLAS OFFSET PRESS
P.B No. 215, SIVAKASI

మామిడిపండ్లలో వెయ్యి రకాలు

హైదరాబాద్, మే 24

మామిడి పండ్లు వెయ్యి రకాలు;

ఇందులో 998 రకాలు భారత వ్యవసాయ పరిశోధనా మండలి ప్రాంతీయ కోవ రేటర్ (పండు) డా॥ కె ఎల్. చాందామాని నట్లు వెల్లడించారు.

ఈ విషయాన్ని వేదిక్కుడ అఖిలభారత పండ్ల పరిశోధన పథకాన్ని ప్రారంభోత్సవ సభలో స్వాగతోపన్యాసం చేస్తూ భారత వ్యవసాయ పరిశోధనా మండలి అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్ ఎల్ కాశ్యార్ తెలియచేశారు.

దేశంలో దాదాపు 50 లక్షల ఎకరాల తోటల విస్తీర్ణంలో 3 లక్షలఎకరాల మామిడి తోటలు ఆక్రమించుకొన్నాయి

మామిడిపండు ప్రపంచ వుత్పత్తిలో 80 శాతం భారతదేశంలోనే జరుగుతున్నది

భారత దేశంలో మామిడిపండ ఉత్పత్తి ప్రధాన కేంద్రాలు వంగారెడ్డి (ఆంధ్రప్రదేశ్) ఒరిస్సా (ఉత్తర ప్రదేశ్) సాబూర్ (బీహారు) పెంగుర్లా (మహారాష్ట్ర)

వంగారెడ్డిలో 310 రకాల మామిడిపండ్లు ఉత్పత్తి అవుతున్నాయి

వేయి రకాలపండ్లు 54 తరగతులుగా విభజింపబడ్డాయి మనదేశం ప్రపంచంలో 90 శాతంపండు వుత్పత్తిచేస్తున్నా ఎగుమతి అయే రకాలు తరగతులకు చెందిన రకాలు మాత్రమే ఉన్నాయి

మామిడిపండ్ల పుస్తక జనవరిహద్దులో జరిగింది

మనదేశం మామిడిపండ్ల ఎగుమతివల్ల సంవత్సరానికి రు. 3.5 కోట్లు విదేశీమారకం సంపాదిస్తుంది.

ఒక మామిడిచెట్టు సంవత్సరాలు 50మండి 60 సంవత్సరాలుంటుంది. తరువాత పండు దిగుబడి తగ్గిపోతుంది

ఈ వెయ్యి రకాల మామిడి పండ్లు ఒక దానికొకటి ఎదోఒక విషయంలో భిన్నత్వాన్ని కలిగివుంటాయి

మన శాస్త్రవేత్తలు దీనిని గమనించి దక్షిణాది నుండి పదిరకం పండును, ఉత్తరాది నుండి దశహారి రకాన్ని ఏకంచేసి నూతన రకం వేంకటాతిని రూపొందించారు. దాని పేరు "మల్లికా" ఇందులో వెయ్యి రకాల పండ్ల గుణాలు నిండివున్నాయి

ఆఫ్రికా సత్వర విముక్తికి పూర్తి తోడ్పాటు

—శ్రీ చవాన్ సందేశం

న్యూఢిల్లీ, మే 24

ఆఫ్రికా సత్వర విముక్తికిగాను భారత ప్రభుత్వం ప్రజలు ఆఫ్రికా ఐక్యతా సంస్థను బలపరుస్తూనే వుంటారని భారతదేశ విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఆఫ్రికా ఐక్యతా సంస్థ 13వ వార్షికోత్సవంసందర్భంగా దాని ప్రధాన కార్యదర్శికి నేడు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

దక్షిణాఫ్రికా జైళ్ళలో మగ్గుతున్న లేదా ప్రవాసంలో వున్న సాహసవంతులైన ఆఫ్రికా ప్రజలు తమ దేశాల్లో వలసవాద, జాతివివక్ష పాలన నుండి స్వేచ్ఛగాను గౌరవంగానూ జీవించేరోజు కొరకు ఎదురు చూస్తున్నారని శ్రీ చవాన్ తెలిపారు.

జింబాబ్వేలో శ్వేత జాత్యహంకార ప్రభుత్వ మొండి వట్టుదల, దక్షిణాఫ్రికాలోని శ్వేత జాత్యహంకార ప్రభుత్వం నాంబియాను అక్రమంగా ఆక్రమించుకోవటం, దక్షిణాఫ్రికాలో జాతివివక్ష పాలన విధానం త్వరలోనే అంతం కాగలదనే ఆశాభావాన్ని శ్రీ చవాన్ వ్యక్తం చేశారు

ఆఫ్రికా ఐక్యతా సంస్థకు పూర్తి తోడ్పాటు సహకారాన్ని ప్రకటిస్తూ ప్రజల

జూట్ పరిశ్రమను జాతీయంచేసే యోచన లేదు

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 25

జూట్ పరిశ్రమను జాతీయం చేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వంవద్దలేదని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ డి పి చటోపాధ్యాయ నిన్న రాజ్యసభలో చెప్పారు.

జూట్ పరిశ్రమలో తీవ్రమైన సమస్యల్ని గురించి కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కల్యాణ్‌రాయ్, డాక్టర్ ఆర్. కె చక్రవర్తి (కాం) ఓ. పి. త్యాగి (జన)లు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి మంత్రి సమాధానమిస్తూ వ్రకటించేస్తున్న జూట్ మిల్లులను ఆధీనంలో పుచ్చుకొని మూతపడిన మిలులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరకుండా మిల్లుల యజమానులు అన్ని మిల్లులను నడుపుతారని చెప్పారు

జూట్ పరిశ్రమ, వస్తువులనిచేసే వాణిజ్యం ఆశాజనకంగాలేదని మంత్రి అంగీకరించారు. ఈ పరిస్థితికి పొడుగుదేరాలనుండి పోటీ, భారత జూట్‌కు, జూట్ వస్తువులకు తగినంత డిమాండ్ లేకపోవడమేనని శ్రీచటోపాధ్యాయ అన్నారు

ఆధునీకరణ కొరకు జూట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న మరో సమస్య అని, జూట్ పరిశ్రమ ఆధునీకరణ కార్యక్రమంలో సహాయం చేయవలసిందిగా భారత పారిశ్రామికాభివృద్ధి సంస్థను ప్రభుత్వం కోరినట్లు మంత్రి చెప్పారు

1973-74 లో జూట్ పరిశ్రమకు నష్టం వచ్చిందని, భారత జూట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మన పొరుగు దేశంతో చర్చలు జరుగుతున్నాయని, ఈ చర్చలు మన వాణిజ్యాన్ని పెంచడానికి సహాయపడగలవని ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు.

కల్యాణ్‌రాయ్ డిమాండ్

ప్రస్తుత జూట్ పరిశ్రమ పరిస్థితి దృష్ట్యా పరిశ్రమను జాతీయం చేయక ముందు వున్న పరిస్థితిలోనే వుందని, అందువల్ల ప్రభుత్వం వెంటనే జూట్ పరిశ్రమను కూడ జాతీయం చేయాలని తనతీర్మానంలో శ్రీకల్యాణ్‌రాయ్ డిమాండ్ చేశారు

డాక్టర్ ఆర్. కె చక్రవర్తి కూడా జూట్ పరిశ్రమకు రు. 30 కోట్లు అప్పటికి ఐదుగు మొత్తం పరిశ్రమను జాతీయం చేయాలని కోరారు.

పిలిప్స్ కంపెనీ ప్రతిపాదనకు ప్రభుత్వ తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 25

పిలిప్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సాధారణ విద్యుత్ సర్వీసులు బల్బులు (15 వాట్స్ నుండి 200 వాట్స్), ఫ్లోరోసెంట్ ట్యూబులు వుత్పత్తిని గణనీయంగా పెంచేందుకు కంపెనీ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం తిరస్కరించింది

కంపెనీ వ్యవహారాల డిప్యూటీమంత్రి శ్రీ వేద వ్యాస దాదువిన్న రాజ్యసభలో ఈ విషయాన్ని తెలియజేశారు. కంపెనీ వ్యవహారాలశాఖ ఉత్తర్వులను, గుత్తపెట్టా జరుగుల నిరోధక కమిషన్ నివేదికను ఆయన సభకు సమర్పించారు

సంవత్సరానికి సాధారణ విద్యుత్ సర్వీసుల బల్బుల ఉత్పాదక శక్తిని 90 లక్షల బల్బులకు, ఫ్లోరోసెంట్ ట్యూబ్ బల్బుల ఉత్పాదక శక్తిని 22 లక్షల బల్బులకు పెంచాలని కంపెనీ ప్రతిపాదించింది

ప్రస్తుతం సాధారణ విద్యుత్ సర్వీసుల బల్బులు (జి. యల్. యస్) అను సంవత్సరానికి 80 లక్షల బల్బులు, ఫోరోసెంట్ ట్యూబ్‌లను 15 లక్షల బల్బులను మాత్రమే ఉత్పత్తి చేసేందుకు లైసెన్సు మంజూరు చేయబడి వుంది.

కంపెనీని విస్తృతపరిచే పథకం వ్యయం రు 166 లక్షలు అవుతుందని పెట్టుబడి పరికరాలు దిగుమతికి రు. 78 లక్షలు, సంవత్సరానికి ముడి పదార్థాల దిగుమతికి రు.76లక్షలుఖర్చవుతుందని అంచనా,

ఈ కంపెనీని విస్తృతపరిచే ప్రతిపాదన పట్ల ఇండియన్ లాంప్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీ కలకత్తాతోసహా అనేక సంస్థలు వ్యతిరేకించగా ఈ ప్రతిపాదనను గుత్తపెట్టుబడుల నిరోధక కమిషన్ తనివేదికలోపరం జరిగింది.

హిందీ వినియోగంపై 3 ఉపసంఘాలు

న్యూఢిల్లీ, మే 24

మంత్రిత్వ శాఖలు, డిపార్టుమెంటు, కార్పొరేషన్లు కార్యాలయాలు, కంపెనీలలో హిందీ వినియోగాన్ని సమర్థించే నిమిత్తం పార్లమెంటు అధికార భాషాకమిటీ మూడు ఉపసంఘాలనేర్పాటుచేసింది.

ఈ మూడు ఉప సంఘాలకు పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు సుధాకర పాండే, యోగేంద్రశర్మ, శంకర్ దయాల్ సింగ్‌లు కన్వీనర్లు.

బూర్గుంపాడులో

అంతంకాని వెట్టి చాకిరి, అంతులేని భూస్వాముల ఆగడాలు

(విశాలాంధ్ర విలేకరి)

బూర్గుంపాడు మే 25నకు భద్రాచలంతో సమీపంలేదు.

ఖమ్మంజిల్లా బూర్గంపాడు భూస్వాములు ఐనప్పటికీ వ్యవసాయ కార్మికులను వెట్టిచాకిరికి గురిచేయటం దౌర్జన్యాలు జరపటం కొనసాగుతున్నవుదంతాలు తెలియవచ్చాయి.

అగ్రకులస్తుడైన ఒక భూస్వామి ముగ్గురు పాలేర్లను ఐదువ్వటికి వెట్టిచాకిరి చేయమని గురిచేస్తున్నారు. ఆయన పాలేరు సర్వయ్య అనే పాలేరు 20 సంవత్సరాలనుండీజీతానికుంటున్నాడు ముందుగా అతనికి రు 600 మాత్రం అప్పుగాయిస్తారు. తక్కువ మానికతో 50 శేరు వడ్లు ఎగుస్తున్నారు అదీ జీతానికి 10 శేర్లు చొప్పున యిస్తున్నారు.

మిగిలిన యిద్దరుపాలేర్లు తోకలరాములు, కేసుపాక వెంకయ్యకూ నెలకు 60 శేర్లువడ్లు రు. 600 అప్పు యిస్తారు. ఆ అప్పు కూడా అలాగే వుండిపోతుంది.

ఒకవేళ ఎక్కువ జీతానికి బాగ్యలో ఎవరైనా పనికి ప్రయత్నం చేసుకుని అవకాశంకూడాలేదు. అలాంటి ప్రయత్నంచేస్తే మొత్తం బాకీకట్టి కదలాలి. లేదా తప్పులు తప్పనిని బెదిరింపులుకూడా జరిగాయి.

మరో భూస్వామి సతాయింపు

మరో బడా భూస్వామి దర్గర గాడిశెట్టి సుందరయ్యఅనేపాలేరు 20 సంవత్సరాలనుండి జీతానికుంటున్నాడు. ఇతనికి నెలకు 30 మానికలు వడ్లుమాత్రంయిస్తున్నారు. దాంతో అతని కుటుంబం ఒకపూటనస్తూ కాలం గడుపుతూంది. పైగా ఎక్కువ తరబడి బాలా ఎస్తులతో పంపుతూ పనుచేస్తున్న అతను తీసుకున్న రు. 800 బాకీ ఇంకా తీరలేదు. ఆ భూస్వామి సతాయింపుమాత్రం ఆగలేదు.

భూస్వామి అనుయాయుల ఆగడాలు

మరో పెద్ద భూస్వామి, వడ్డీ వ్యాపారి అనుయాయులు ఈ నెల 15 న ఆదివారం సత్యనారాయణ అనే ఆతనింట్లో దొరకబడి యీ ఇంటోడొంగసాపుందని తమయ్యగారు చెప్పారంటూ 3 కాసుల బంగారం రు 240 నగదు దౌర్జన్యంగా తీసుకుపోయినట్లు తెలుస్తున్నది

ఇక్కడ యీ భూస్వాములు ఇళ్ళ దొంగతనాలు, అలాగే గిరిజన గ్రామంలో ప్రవేశించి వారు పండించిన పుట్టలను, వగైరా ట్రాక్టరుమీద తెచ్చుకోవడం, గిరిజనులను బెదిరింపడంలాంటి అయిన ఆగడాలకు అంతులేకుండా వుంది.

వైద్యోద్యోగుల ఎన్నికలు

ఎం. జి. ఎం. ఆసుపత్రిలో

వరంగల్, మే 25

వరంగల్‌లోని మహాత్మాగాంధీ స్మారక ఆసుపత్రిలో వైద్యోద్యోగుల ఎన్నికలు ఈ నెల 17 న ఉత్కండ శ్రీ యం. కనకయ్య అధ్యక్షతన జరిగాయి.

ఈ సందర్భంగా జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో శ్రీయుతులు జి రామసుందర్ (రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి), యస్. పి. దయానంద్ (కార్యదర్శి), కె పిత్తయ్యలు ప్రసంగించారు.

కార్యవర్గానికి సమావేశం 35 మందిని ఎన్నుకున్నది. ఆఫీసు బేరర్లుగా యీ క్రింది వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షులు : శ్రీ ఆర్. నర్సయ్య.

ఉపాధ్యక్షులు : శ్రీ మతి ఎస్. లక్ష్మి, శ్రీయుతులు యం కనకయ్య, వి వెంకటయ్య కె కట్టయ్య.

కార్యదర్శి : మొహమ్మద్ అహ్మద్ అలీ.

సహాయ కార్యదర్శులు : శ్రీమతి యం. రాజమ్మ, శ్రీయుతులు యస్. విఠల్, అబ్దుల్ అలీ ఖాన్ బహదూర్.

కోశాధికారి : శ్రీ కె పిత్తయ్య.

ముదివర్తి చెరువు బంజరుసాగుదార్ల శిస్తు సమస్య

కోవూరు, మే 25

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకాలో కోవూరు పిర్కా జమాబందీ యీనెల 19 న జరిగింది.

ఈ జమాబందిలో జిల్లా రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ గునపాటి రామకృష్ణయ్యపాల్గొని ముదివర్తి గ్రామ చెరువు బంజరు సాగుదార్లకు జరుగుతున్న అన్యాయంపై మెమొరాండం యిచ్చి మాట్లాడారు.

ముదివర్తి చెరువు సాగుదార్లకు శిస్తులు విడవబడుతూ ఏరియాలో ఎకరానికి రు. 35 వసూలు చేస్తూ, అదే చెరువులో ముదివర్తి ఏరియాలో ఎకరానికి రు. 55 వసూలు చేయడం అన్యాయమన్నారు

జమాబందిలో ఆఫీసరయిన కావేరి ఆర్. డి. ఓ. ఆ అదనపు వసూలు వాపసు యిప్పించగలనని హామీ యిచ్చారు

ఈ సంవత్సరం కోవూరు తాలూకాలో సామాన్య ప్రజలుచేసిన బంజరు సాగుపై సెస్సులు విధించలేదు. (వి.ని)

పలివాల గ్రామ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త మృతి

నల్లగొండ, మే 25

నల్లగొండ తాలూకా పలివాల గ్రామానికి చెందిన కొండవీటి బుచ్చిరెడ్డి ఈ నెల 19 న జరిగిన గుండెపోటుతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు.

ఆయనకొంతకాలం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘానికాధ్యక్షులుగా, అధ్యక్షులుగా పని చేశారు.

మూడు సంవత్సరాలపాటు ఆయన జైలుశిక్ష అనుభవించారు. జీవితాంతం పేదలకు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడారు.

ప్రజా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ పి. దర్శనరెడ్డి ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. (వి. ని.)

తీరట్టైనప్పుడు దీపం పెలిగించుకోవాలి! మనిషికి ఆశే దీపం! ఆశను పెలిగించుకుంటే చీకటే వుండదు!!

సురేష్ మూవీస్
సెక్రటరీ
ఈస్ట్‌మన్ కలర్
మరపురాని నవలకు మరువలేని దృశ్యకల్పన!
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు

అత్యధికమయిన సినిమాచిత్రపరిమితుల్లో నిర్మాణమైన సురేష్ మూవీస్



విజయలక్ష్మీ పిక్చర్స్ సమర్పణ
రాజ్యం ప్రొడక్షన్స్
కుంకుమ
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాతలు. లక్ష్మీరాజ్యం-శ్రీధరరావు శ్రీకాంత్‌నహాటా
దర్శకత్వం: యస్. డి. లాల్
శ్రీకాంత్ ఆర్ట్స్

మార్కెట్ ధరలు

విజయవాడ, మే 25

విజయవాడ అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్ వేడు అందజేసిన 24-5-76 నాటి లోకు ధరలు. (క్వింటాల్ పక్కన పంచి, కర్చులు, పన్నుల మినహా)

	మచూరి	అక్కుబళ్ళ
ధాన్యం		
విజయవాడ	108.00	96.00
బియ్యం		
విజయవాడ	183.00	167.00
అపరాలు		
	కందులు	మినుములు
విజయవాడ	120.00	208.00
రాజమండ్రి	130.00	205.00
గుంటూరు	124.00	210.00
	పెసలు	శనగలు
విజయవాడ	145.00	125.00
రాజమండ్రి	165.10	—
గుంటూరు	135.00	120.00
వేరుశనగ		
	పప్పు	నూనె
విజయవాడ	—	445.00
సంగ్యాల	100.50	430.00
బెల్లం		
	1వ రకం	2వ రకం
అనకాపల్లి	202.00	190.00
తాడేపల్లి గూడెం	210.00	192.00
ధనియాలు		
విజయవాడ		425.00
పసుపు		
	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	240.00	210.00
కడప	221.25	209.25
మిర్చి		
	1వ రకం	2వ రకం
గుంటూరు	675.00	600.00
చింతపండు		
	1వ రకం	2వ రకం
విజయవాడ	280.00	250.00
కొబ్బరికాయలు		
	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	600.00	700.00
పాలకొల్లు	500.00	640.00
బొంబాయి		
బంగారం అందరి 10 గ్రాములకు		247.00
వెండి స్పాట్		1251.00

టెండరు ప్రకటన

రె. జ. నెం. 44/76 ది. 22-5-76

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా, ఇండవల్లి గ్రామపంచాయితీకి ఈ దిగువ తెల్పిన పిట్టి పని చేయు నిమిత్తం సీలు వేసిన కవరుల్లో ఈ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని ది. 31.5.76 రోజుతారీఖు సాయంత్రం 4.00 గంటల వరకు తీసుకొని, అదేరోజున తరిగి 4.30 గంటలకు హాజరయిన కాంట్రాక్టర్ సమక్షమున పదరు కవరుల్లో తెరవబడును తక్కువ రేటుగల కవరును ఆమోదించబడును

షరా: ఇతర వివరములు ఈ పంచాయితీ పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును

క్ర. నెం.	పని వివరం	అంచనా మొత్తం	ధరావత్తు
1.	పోలేరమ్మ గుడికి సెప్టిటాంకు క్రొత్తగా పట్టిష్టపరుచుట	రూ 4000/-	రూ 200/-

ఇండవల్లి
31-5-76

(సం) కారెంపూడి కృష్ణమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటరు అండ్ పబ్లిషరు టి. వెంకటేశ్వరరావు, ఎడిటరు : సి. తాళ్లపాలెం, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్ విజయవాడ-521004 R. NO. 1138/57